# ఆనందించుటకు గల కారణము

## A Cause for Rejoicing

**పాఠ్యోద్దేశము** : తప్పిపోయిన వారిపట్ల పరలోకసైన్యమునకు గల సంబంధముతో సంఘము పాలుపంచుకొనవలెను మరియు పాపి మారుమనస్సు పొందినప్పుడు వారితో కలిసి సంఘము సంతోషించవలెనని చూపుట.

**లేఖన భాగము** : లూకా 15:1-32.

## ఈ మూడు ఉపమానములు చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము** : యెరూషలేము ప్రాంతమునందు లేదా పెరయ నందలి యొర్దాను దగ్గర ప్రదేశము, లూకా 13:34,35.

**సందర్భము** : పరిసయ్యులు మరియు శాస్త్రులు పాపులను పరిగణించిన ప్రజలతో యేసు సహవాసము చేయుచుండుటనుబట్టి వారు సణుగుకొను చుండిరి, లూకా 15:1,2.

**సమయము** : తన మరణమును కోరునట్లు యూదా నాయకులను రెచ్చ గొట్టునట్లు ఎదుర్కొనుటకు ముందు మరియు యెరూషలేము ప్రదేశమునకు కొద్దిముందు. లూకా 19:37-42

**శ్రోతలు** : సుంకరులు మరియు పాపులు అక్కడవుండిరి కాని సణగు కొనుచున్న పరిసయ్యులకు మరియు శాస్త్రులకు సమాధానము చెప్పుటకు ఉపమానములు చెప్పబడెను.

**లక్ష్యము** : ప్రజలు తాము కోల్పోయిన వస్తువులను దొరికినప్పుడు ఆనందము పొందు రీతిగనే తప్పిపోయిన సభ్యులు (దేవుని ధనము) తమ నీతిగల స్థానమునకు పునరుద్ధరించబడినప్పుడు పరలోకసైన్య సమూహము ఆనందించునని చూపించుట.

## ఉపోద్ఘాతము

*దుష్టులు మరణము నొందుటచేత నాకేమాత్రమైన సంతోషముకలుగునా? వారు తమ ప్రవర్తనను దిద్దుకొని బ్రతుకుటయే నాకు సంతోషము ఇదే ప్రభువగు యెహోవా వాక్కు. యెహెజ్కేలు 18:23.*

*ఆయన, మనుష్యులందరు రక్షణపొంది సత్యమును గూర్చి అనుభవజ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు. 1 తిమోతి 2:4.*

*అందుకు పేతురు నోరుతెరచి ఇట్లనెను. దేవుడు పక్షపాతికాడని నిజముగా గ్రహించి యున్నాను. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడచుకొనువానిని ఆయన అంగీకరించును.*
*అపొ. కార్య. 10:34,35.*

సర్వశక్తిమంతుడైన దేవుడు మనలను గూర్చి ఈ ఆలోచనలను కలిగి వున్నాడని తెలసికొనుట మనకు ఆదరణనిచ్చును. మానవులందరూ ఆయన బిడ్డలుగాఉండుటకు సృజింపబడినారు. ఆయనను దూషించి, అత్యంత భయంకరమైన రీతిలో చంపుదురని ఆయనకు తెలసినప్పటికిని నశించినవారిపట్ల యేసుక్రీస్తు అంతే బాధ్యతను కలిగివుండెను.

*యెరూషలేమా, యెరూషలేమా, ప్రవక్తలను చంపుచును నీ యొద్దకు పంపబడిన వారిని రాళ్లతో కొట్టుచును ఉండుదానా, కోడి తన పిల్లలను రెక్కల క్రిందకేలాగు చేర్చుకొనునో ఆలాగే నేనును నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చుకొనవలెనని యుంటిని గాని మీరు ఒల్లకపోతిరి. మత్తయి 23:37.*

భూమిపై ఇంతకుముందెన్నడు జరుగని గొప్ప సువార్త కార్యక్రమము పరిశుద్ధాత్మ యేసుక్రీస్తుకు సహకరించుట ద్వారా నిర్వహించబడెను. దానిని గూర్చి అపొస్తలుల కార్యగ్రంథమునందు మనము చదువవచ్చును. పరలోకమునందలి దూతలు దేవుని గృహము నుండి తప్పి పోయిన ప్రతిఒక్కరి కొరకైన తమ బాధ్యత యందు దేవత్వముతో జతకూడిరి.

*అటువలె మారుమనస్సు పొందు ఒక పాపివిషయమై దేవుని దూతలయెదుట సంతోషము కలుగునని మీతో చెప్పుచున్నాననెను. లూకా 15:10.*

క్రీస్తునకు వెలుపటనున్న వారిపట్ల పరలోక సైన్య సమూహమునకు ఉన్న అక్కర పట్ల దేవుని వాక్యము చాలా ఖచ్చితముగానున్నది. సర్వలోకమునకు వెళ్ళి దేవుని రాజ్యసువార్తను ప్రకటించు పనిని యేసు తన శిష్యులకు మరియు క్రైస్తవులకు ఇచ్చెను. ముగ్గురు సువార్తల రచయితలు మన కొరకైన ఆయన ఆజ్ఞను నమోదుచేసిరి. మత్తయి 28:18-20; మార్కు 16:16-18; లూకా 24:45-49 చూడుము. దేవత్వము నందలి ఒకవ్యక్తి ప్రత్యక్షముగా సువార్త ప్రకటించిన వానిగా నుండుట చరిత్రలో అతి కొద్దికాలమై యున్నది. అది యేసుక్రీస్తు శరీరధారిగ వచ్చినప్పుడు సంభవించెను. నేడు, నశించిన లోకమునకు బోధించుటకు దేవుడు క్రైస్తవులమైన మనపై ఆధారపడు చున్నాడు. ఏ తరములోనైన ఎంత మొత్తములో సువార్తపని జరిగెను అనునది విశ్వాసులైన సంఘ సభ్యుల సంఖ్యతో నేరుగా సంబంధము కలిగియున్నది.

*నీవు అనేక సాక్షుల యెదుట నావలన వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము. 2 తిమోతి 2:2.*

అపొస్తలుడైన పౌలు, అపొల్లో మరియు ఇతరులు "దేవుని యొక్క జతపని వారైయున్నారు" అని చెప్పెను. (1 కొరింథి. 3:9). సువార్తకు సంబంధించి మరియు సంఘ పరిపక్వతకు సంబంధించి అప్పుడువారు ఎక్కడ నిలిచియున్నారో అక్కడ నేడు సంఘము నిలిచి యుండవలెను. సత్యము నుండి తొలగిపోయిన సంఘసభ్యులను పునరుద్ధరించుట ఈ పనిలో భాగమైయున్నది (యాకోబు 5:19,20 యూదా 22).

## పాఠము

మన పాఠ్యాంశమునందలి ఉపమానములలో, గొఱ్ఱెలకాపరి తప్పిపోయిన గొఱ్ఱె కొరకు వెదకుచున్నట్లుగా, ఒక స్త్రీ తప్పిపోయిన నాణెము కొరకై వెదకుచున్నట్లుగా లేదా తప్పిపోయిన బిడ్డకొరకైన ఒక తండ్రి యొక్క బాధ్యతను చూపునట్లుగా నశించిన ఆత్మల కొరకై వెదకుట మన క్రైస్తవ జీవితమునకు ప్రాథమికమైయున్నదని యేసు స్పష్టముగా తెలియజేయుచున్నాడు తనకున్న వందగొఱ్ఱెలలో ఒకటి తప్పిపోయినప్పుడు, సురక్షితముగానున్న తొంబదితొమ్మిది గొఱ్ఱెల విషయమై బాధ్యత కలిగియున్న గొఱ్ఱెల కాపరి నెవనిని మంచి కాపరియైయున్నాడని ఎవ్వరూ భావించరు.

కుటుంబముగా పనిచేయుచున్న సంఘము భూమిపై ఒక అత్యంత సుందర మైన సంగతియైయున్నది. అది క్రీస్తు శరీరమైయున్నది. అది భూమిపై దేవుని యొక్క మహిమయై యున్నది. మనమందరము అక్షయమైన బీజము నుండి తిరిగి జన్మించి యున్నాము గనుక మన సహోదరులను ఎంతో ఎక్కువగా ప్రేమించబద్ధులమై యున్నా మని లేఖనములు మనకు బోధించుచున్నవి (1 పేతురు 1:22,23). అయితే, ఉపమానముల యందు, నశించిన ప్రజలకొరకై గొప్పబాధ్యతను క్రైస్తవులు కలిగియుండవలెనని యేసు బోధించెను. తప్పిపోయిన గొఱ్ఱె మరియు నాణెము సంఘమునందు తప్పిపోయిన సభ్యునికి గురుతుగా ఉన్నవా లేదా జీవించుచున్న సమస్త దేవుని యొక్క ఆత్మలకు గురుతుగానున్నవా? నిజముగా అది ఎవరికి చెందినదో అప్రస్తుతము, నశించినది అంటే నశించినదే. దేవుడు నశించి పోవుచున్న ఏ ఆత్మనుబట్టి సంతో షించడు. దేవ దూతలు మారుమనస్సునొందిన పాపులందరిని బట్టి సంతోషింతురు.

యేసు మనకు ఆజ్ఞాపించిన దానిని చెయ్యని సంఘము తన స్వరక్తముతో మనలను కొనిన వానితో ఏదో ఒకవిధమైన సమస్యను కలిగియున్నారు అని మనము తీర్మానించవచ్చును (యోహాను 14:21; అపొ. కార్య. 20:28). చివరకు ఆయనే మన తీర్పరియైయున్నాడు (యోహాను 5:22). అయితే ఇంతకు మన సమస్య యేమైయున్నది? అది ఆత్మీయ అభివృద్ధికి సంబంధించిన సమస్యయై యున్నదని మనకు తెలియును. ఎందుకనగా క్రైస్తవులు ఎదుర్కొను సమస్య కేవలము దానికి సంబంధించినదై యుండును.

కొన్ని స్థానిక సంఘములు యేసు తన స్వరక్తమిచ్చి సంపాదించిన ఇతర స్థానిక సంఘముల కొరకు అంతగా పట్టించుకొనవు. ఇది జయించవలసిన తీవ్రమైన సమస్యయై యున్నది, ఎందుచేతననగా దేవుడు యేసును పరలోకము నుండి పంపెననుటకు "విశ్వాసుల యొక్క ఐక్యత" ఒక గురుతైయున్నదని యేసు చెప్పెను. (యోహాను 17:20,21). కొంతమంది సంఘసభ్యులు తమ సొంత శరీరమునందలి మరొక సంఘ సభ్యులను కనీసము ఇష్టపడరు. అట్టివారు పేతురు చెప్పిన ఆత్మీయ వృద్ధిపట్టిక యందలి సహోదరప్రేమకు (గ్రీకు నందు - ఫిలదెల్ఫియా) చేరుకొనలేదని మనము అర్థము చేసుకొందము. ఇది పరస్పర సహకార పట్టికయైయున్నది. ఎందుచేతననగా అది "ఆత్మీయ ఎదుగుదల నిచ్చెన"పై పైకిపోవును మరియు అక్కడి నుండి ఇంకా పైకిపోవును. మనము స్వాస్థ్యము పొందు దానికి అంతములేదు. క్రైస్తవులు మరింత పరిశుద్ధులుగా వృద్ధి చెందుచూ నుండవలెను. ఇంతక్రితము మనము అభివృద్ధి చెందిన దానికి మనము మరింత చేర్చవలెను మరియు తరువాత దానిని మరల మరల చేయవలెను. 2 పేతురు 1:3-7 చూడుము.

ఆత్మీయ అభివృద్ధిని గూర్చి పేతురు పేర్కొన్న పట్టికయందలి చిట్టచివరి లక్షణము ప్రేమయైయున్నదని దయచేసి గమనింపుము (అగాపె - గ్రీకు). ఇట్టి నాణ్యమైన ప్రేమను యేసు కలిగియుండెను, అది తన శత్రువుల కొరకు తన ప్రాణమును పెట్టునట్లు చేసెను (రోమా 5:6-8). ప్రతిస్థానిక సంఘములలోను మరియు ప్రతి క్రైస్తవునిలోను ఇటువంటి బలముగల ప్రేమ, నశించినవారిని వెదకు మనరాజు యొక్క ఆజ్ఞను కొనసాగించుటకు ఆవశ్యకమైయున్నది. మనము ఎవరికయితే సువార్త ప్రకటిస్తున్నామో వారిదగ్గర నుండి ఎటువంటి ప్రేమను దైవప్రేమ (అగాపె) ఆశించదు. నశించిన ప్రజలు కొందరు లేదా అందరు, మన ప్రయాత్నాలను అభినందించరు (1 పేతురు 3:13-16).

మనరాజు తన మరణమును జ్ఞప్తిచేసుకొనమని కోరెను గనుక ప్రతి ఆదివారము మన సంఘ కుటుంబముతో సంభాషించుటకు ప్రభువు సంఘ సభ్యులందరు గొప్ప ప్రయత్నం చేతురు. మన సంఘ కుటుంబమును ప్రోత్సహించుటకు అనేకమంది సభ్యులు సహవాస కూడికలకు హాజరవుదురు. మనము సహోదర ప్రేమ (ఫిలియో)ను కలిగియున్నాము. ఇది హెబ్రీ గ్రంథకర్త తన పత్రిక గ్రహీతలను గూర్చి మెచ్చుకొనిన యేకైక సత్ప్రవర్తనైయున్నది (హెబ్రీ 6:9-12). వారు సహోదరప్రేమ (ఫిలియో)ను కలిగియున్నారు. అయితే, వారు ఫలమును ఫలించుట లేదు. వారు ఆత్మ సంబంధమైన సమస్యలో వుండిరి. (హెబ్రీ 10:35-39). ఒకానొక ప్పుడు వారు దైవప్రేమ (అగాపె)ను కలిగియున్నారు కాని హెబ్రీపత్రిక వ్రాయు సమయమునకు వారు నశించిన వారిని వెదకు తమ ఆశక్తిని కోల్పోయిరి (హెబ్రీ 10:32-34). ప్రేమ వృద్ధి నియమము విషయంలో సమస్యను కలిగియున్నారు. ఒకనిలో కండలు పెరుగునట్టి రీతిగనే ఈ నియమము పనిచేయును. మనము సాధన చేయవలెను.

అపొస్తలుల కార్య గ్రంథమునందు సంఘ సభ్యులు సువార్త పనిచేయుటను ఆదివారమును కూడుటను ప్రారంభించినానాడే మొదలుపెట్టిరి. అపొ. కార్య. 4:29-31, 5:41,42 చూడుము. నశించిన వారిని ప్రేమించుటచే వారు దైవప్రేమను (అగాపె) నేర్చుకొనిరి. మనము అదే సూత్రమును అనుసరించుటచే మన సహోదరులను ప్రేమించుటను నేర్చుకోగలము. ప్రేమ క్రియావాచకమై యున్నది, అందుచేత మనము మారుమాట చెప్పకుండ ప్రేమించుదము.

ఈ పనిని కొనసాగించు బాధ్యతను సంఘమునందు ఎవరు కలిగియున్నారు? సంఘము దేవునికి మహిమను చెల్లించునట్లు ఒక గుంపుగా పనిచేయవలెను. అందు చేత, సంఘపెద్దలు సంఘమును కాయువారై యుంటుండగా ఈ కార్య క్రమమును యేర్పాటుచేయు బాధ్యతను కలిగియున్నారు. సభ్యులందరు సంఘ నాయకులతో సహకరించు బాధ్యతను కలిగియున్నారు (హెబ్రీ 13:17). సంఘము సువార్త ప్రకటించు మరియు బోధించు పెద్దలకు మరియు అదేవిధమైన పనిని చేయుచున్న సాధ్యమైనంత మంది సభ్యులందరికి ఆర్థికముగా సహాయముచేయవలెను (1 కొరింథి 9:6-11; 1 తిమోతి 5:17,18).

అపొస్తలుల కార్యగ్రంథమునందు హింసించబడుచున్నప్పుడు సువార్త ప్రకటించిన సంఘములను గూర్చి మనము చదువగలము. “కాబట్టి చెదరిపోయిన వారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి” (అపొ. కార్య. 8:4). అయితే సువార్త ప్రకటించువారందరికి సహాయము చేయగలిగి యుండిరని భావించలేము. అపొస్తలు డైన యోహాను అవశ్యకమైన కొద్ది సహాయముతో లోకమును సువార్తీకరణ చేయుట కొరకు ఒక నమూనా మనకు ఇచ్చెను. 3 యోహాను 1-14 చూడుము. “ఈ నామము నిమిత్తము వెళ్ళిన” ఇటువంటి క్రైస్తవులకు సంఘములు సహాయము చేసిన లేదా చేయగలిగి ఉన్న అది మంచిపనియై యుంటుంది. అయితే అది వారియొక్క సువార్త ప్రకటించు కార్యక్రమమును ఆపకూడదు. అపొస్తలుడైన పౌలు కూడా తరచుగా సహాయమును పొందునట్లు విఫలుడాయెను (ఫిలిప్పీ 4:15).

ప్రస్తుత మన కాలమునందు, సువార్త ప్రకటించుటలో ప్రభువు యొక్క ప్రజలు చాలా చురుకుగానున్నారు. అనేక దేశములలో చాలా తక్కువ హింసను మనము కలిగి యున్నాము. మనము గొప్పసంపదను మరియు సాంకేతికతను కలిగియున్నాము. అన్నిటికంటె పైగా, పరలోక సైన్యసమూహము మనపై వున్నదని మనకు తెలియును. వారు మనతో వెళ్ళుదురు. కాని వారు ఒక్కరే వెళ్ళరు. నశించిన వారికొరకైన దేవుని యొక్క బాధ్యతను గూర్చి తప్పిపోయిన కుమారుని యొక్క ఉపమానము బహుగా హత్తుకుపోవు వర్తమానమై యున్నది. మారుమనస్సునొంది మరియు ఆయన చిత్తమును చేయు పాపులందరికి తండ్రిగా నుండుటకు దేవుడు అంగీకరించెనని అది నొక్కి ఒక్కాణించు చున్నది. భూమిమీద నశించిపోయిన ప్రతివ్యక్తి కొరకు దేవుని యొక్క హృదయమునందు చోటు కాళీగా వున్నది.

*లేచి తండ్రి యొద్దకు వచ్చెను. వాడింక దూరముగా ఉన్నప్పుడు తండ్రి వానిని చూచి కనికరపడి, పరుగెత్తి వాని మెడమీదపడి ముద్దుపెట్టుకొనెను. లూకా 15:20.*

దూతలు ఆనందించుటలో ఆశ్చర్యపడవలసినదేదియులేదు. సంఘము తప్పి పోయిన కుమారుని లోనికి తీసుకొని వచ్చు ప్రతిసారి, దూతలు ఇటువంటి విధమైన పునరేకీకరణను చూతురు. ఇది సృష్టికర్తకు మరియు ఆయన సృష్టమునకు మధ్య జరిగిన పునరేకీకరణమైయున్నది. ఇది తండ్రి మరియు తన బిడ్డల మధ్య జరిగిన సమాధానము. (2 కొరింథి 5:8-21, 6:17,18). ఈ ఉపమానము నుండి సువార్త ప్రకటనపై ఒక గొప్ప పాఠమును మనము నేర్చుకొందుము. అయితే, తప్పి పోయిన కుమారుని యొక్క అన్నకు సంబంధించి మరొక ఉపయోగకరమైన సందేశమువున్నది. తొంబదితొమ్మిది గొఱ్ఱెల వలెనే అతడు తన గూటలో భద్రతను అనుభవించెను. ఆ గొఱ్ఱెలు నేటి కాలపు సంఘసభ్యులకు గురుతుగా నుండెను. మనము సురక్షితముగా నున్నాము, అయితే దేవుడు సమస్త జనులు సురక్షితముగా నుండవలెనని కోరు చున్నాడు. ఈ లోకమునందు నశించిన వారిని గూర్చి ఎక్కువ బాధ్యతను కలిగి యుండని సంఘసభ్యులు పెద్దకుమారుని యొక్క సమస్తమైన స్వార్థపరత్వమును కలిగియున్నారు. నశించిన తన సహోదరుడు క్షమాపణ కోరుకుంటూ తిరిగి ఇంటికి వచ్చినప్పుడు మరియు మారుమనస్సు నొందినప్పుడు పరలోక సైన్య సమూహముతో కలసి ఆనందించుటను గూర్చి అతడు పట్టించుకొనలేదు. సువార్త ప్రకటించు పనిచేయుసంఘము నశించిపోయిన కుమారుడు దొరకినప్పుడు అదేవిధముగా సంతోషించును.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఈ పాఠము ఎందుకు అందరికి ఆదరణనిచ్చుచున్నది?
2. నశించిన వారికొరకైన యేసు యొక్క కనికరమును వెల్లడిపరచు లేఖనమును పేర్కొనుము?
3. ఏ తరములోనయినను జరిగినటువంటి సువార్త పరిచర్య యొక్క పరిమాణమును నిర్ణయించుట కొరకైన ప్రమాణము యేమైయున్నది?
4. మన ఆత్మీయ అభివృద్ధికి నశించిన ఆత్మలను వెదకుట ఎట్లు ప్రాథమికమై యున్నది?
5. సువార్త ప్రకటన పరిచర్య యందు ఆశక్తిలేని సంఘమును గూర్చి ఎటువంటి నిర్ణయమునకు రావచ్చును?
6. దేవుడు మహిమపరచబడునట్లు సువార్త ప్రకటనపని స్థానిక సంఘముచే ఎట్లు కొనసాగించబడవలయును?
7. తప్పిపోయిన కుమారుని ఉపమానమునందు సువార్త ప్రకటన పరిచర్య కాకుండ మరొక ప్రాముఖ్యమైన పాఠము యేమైయున్నది?
8. సువార్త ప్రకటనపని చెయ్యని సంఘము కలిగియున్న మరొక సమస్య యేమై యున్నది?